# వ్యవసాయ పధకాలు

| రాష్ట్రప్రభుత్వ పథకాలు | కేంద్రప్రభుత్వ పథకాలు | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు |
|---|---|---|
| 1. వై.ఎస్.ఆర్. రైతు భరోసా<br>2. జలయజ్ఞం<br>3. వ్యవసాయ యాంత్రీకరణ<br>4. బిందు సేద్యం | 1. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (PMKSY)<br>2. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన (PMFBY)<br>3. ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన<br>4. పరంపరాగత్ కృషి వికాస యోజన | 1. ఈ క్రాప్ బుకింగ్ ( మీ భూమి వెబ్ పోర్టల్)<br>2.పొలం పిలుస్తోంది<br>3. ఇనామ్ (NAM)<br>4. సాయిల్ హెల్త్ కార్డ్స్<br>5. "ప్రధానమంత్రి - అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్ పథకం" (PM - AASHA)<br>6. ఈ పంట మొబైల్ ఆప్<br>7. రైతు సేవ మొబైల్ ఆప్ |

Vyoma.Net

## పశు సంవర్ధక శాఖ

| రాష్ట్రప్రభుత్వ పథకాలు | కేంద్రప్రభుత్వ పథకాలు | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు |
|---|---|---|
| 1. గోకులం/మినీ గోకులం<br>2. గొర్రెలకు, మేకలకు మరియు పాడిపశువులకు భీమా | | 1. సంచార పశువైద్య సేవలు<br>2. గోపాలమిత్ర కేంద్రాల వద్ద సంతానోత్పత్తి క్యాంపులు |

## సంక్షేమం

| రాష్ట్రప్రభుత్వ పథకాలు | కేంద్రప్రభుత్వ పథకాలు | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు |
| --- | --- | --- |
| 1. వై.ఎస్.ఆర్. భీమా<br>2. వై.ఎస్.ఆర్. భరోసా<br>3. షెడ్యూల్ తెగల సంక్షేమము<br>4. షెడ్యూల్ కులాల సంక్షేమం<br>5. వెనుకబడిన తరగతుల సంక్షేమం<br>6. మైనారిటీల సంక్షేమం<br>7. బ్రాహ్మణ సంక్షేమం<br>8. కాపు సంక్షేమం<br>9. పాస్టర్లు & అర్చకులకు గౌరవ వేతనాలు, జీతాలు వగైరా<br>10. ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకం | 1. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన<br>2. ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన<br>3. అటల్ పెన్షన్ యోజన<br>4. ప్రధానమంత్రి వయ వందనయోజన<br>5. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎస్.ఎఫ్.బి.ఎస్)<br>6. రాష్ట్రీయ వయోశ్రీ యోజన | 1. గిరి సేవ<br>2. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన<br>3. ప్రజా పంపిణీ వ్యవస్థ<br>4. సుగమ్య భారత్ అభియాన్ |

## స్త్రీ-శిశు సంక్షేమం

| రాష్ట్రప్రభుత్వ పథకాలు | కేంద్రప్రభుత్వ పథకాలు | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు |
| --- | --- | --- |
| 1. వై.ఎస్.ఆర్. చేయూత<br>2. వై.ఎస్.ఆర్. ఆసరా<br>3. దీవెన<br>4. వై.ఎస్.ఆర్. పెళ్ళి కానుక<br>5. అమృత హస్తం | 1. బేటీ బచావో - బేటీ పడావో<br>2.ఉడాన్<br>3. సుకన్య సమృద్ధి యోజన<br>4. కిశోర బాలికల పథకం (సబల)<br>5. జననీ సురక్షా యోజన<br>6. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన | 1. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్<br>2. మహిళా మాస్టర్ హెల్త్ చెకప్<br>3. ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్<br>4. మిషన్ - ఇంద్రధనుష్ |

Vyoma.Net

## వైద్య మరియు ఆరోగ్యం

| రాష్ట్రప్రభుత్వ పథకాలు | కేంద్రప్రభుత్వ పథకాలు | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు |
|---|---|---|
| 1. ఆరోగ్యశ్రీ<br>2. కుటుంబ నియంత్రణ ప్రోత్సాహకం<br>3. కుటుంబనియంత్రణ భీమా పథకం | 1. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (PM-JAY) పథకం<br>2. ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన<br>3. రాష్ట్రీయ స్వాస్త్య భీమా యోజన<br>4. రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమ్<br>5. నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ స్కీమ్ | 1. 108 అంబులెన్స్ సేవలు<br>2. సంచార వైద్య సేవలు (104)<br>3. ప్రధానమంత్రి భారతీయ జన ఔషదీ కేంద్రాలు |

## విద్య

| రాష్ట్రప్రభుత్వ పథకాలు | కేంద్రప్రభుత్వ పథకాలు | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు |
|---|---|---|
| 1. అమ్మఒడి<br>2. బడికొస్తా<br>3. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి<br>4. విద్యోన్నతి పథకం<br>5. విదేశీ విద్య పథకం<br>6. విదేశీ విద్యాదరణ పథకం<br>7. ఫీజు రీయింబర్స్‌మెంట్ | 1. సర్వ శిక్షా అభియాన్<br>2. మధ్యాహ్న భోజన పథకము<br>3. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ | 1. మెట్రిక్ అనంతరం వసతి గృహములు<br>2. ప్రీ మెట్రిక్ విద్యార్థులకు వసతి గృహములు మరియు సౌకర్యం.<br>3. స్టడీ సర్కిల్<br>4. ఏకలవ్య ఆదర్శ రెసిడెన్షియల్ పాఠశాలలు<br>5. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలు |

Vyoma.Net

## జీవనోపాధులు

| రాష్ట్రప్రభుత్వ పథకాలు | కేంద్రప్రభుత్వ పథకాలు | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు |
|---|---|---|
| 1. చిరు, వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం<br>2. దుకాణాలు నిర్వహించే నాయి బ్రాహ్మణులు, దర్జీలు, రజకులకు ఆర్థిక సహాయం<br>3. మత్స్యకార కుటుంబాలకు చేపల వేట నిషేధ సమయంలో ఆర్థిక సహాయం<br>4. చేనేత కుటుంబాలకు ఆర్థిక సహాయం | 1. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం<br>2. ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన<br>3. ప్రధానమంత్రి ముద్ర యోజన<br>4. మహిళా కిసాన్ సశక్తికరన్ పరియోజన<br>5. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన | 1. మహిళా - ఇ హాత్ |

## మౌలిక వసతుల కల్పన

| రాష్ట్రప్రభుత్వ పథకాలు | కేంద్రప్రభుత్వ పథకాలు | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు |
|---|---|---|
| 1. వై.ఎస్.ఆర్. గృహ నిర్మాణం<br>2. సుజల స్రవంతి | 1. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన (గ్రామీణ)<br>2. జాతీయ గ్రామీణ త్రాగునీటి పథకం<br>3. స్వచ్ఛ భారత్ అభియాన్<br>4. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన<br>5. శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రుర్బన్ మిషన్ (NRuM)<br>6. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన<br>7. సౌభాగ్య (సహజ్ బిజిలి హర్‌ఘర్ యోజన) (రూరల్)<br>8. ఉజాలా<br>9. ప్రధానమంత్రి ఉజ్వల యోజన | |

Vyoma.Net

# వ్యవసాయ పథకాలు

## రాష్ట్రప్రభుత్వ పథకాలు

### 1) వై.ఎస్.ఆర్. రైతు భరోసా

ప్రతీ రైతు కుటుంబానికి పంట పెట్టుబడి నిమిత్తం ఏటా రూ.12,500/-లు చొప్పున వరుసగా నాలుగేళ్ళ పాటు రూ.50,000/-లు మొత్తాన్ని చెల్లిస్తారు.

**ఈ పథకం లోని ఇతర ముఖ్య అంశాలు:**

రైతులకు ఉచితంగా బోరు వేయించడం

పగటిపూటే 9 గంటల ఉచిత కరెంటు

వడ్డీ లేని పంట ఋణాలు

4,000 కోట్లతో ప్రకృతి విపత్తుల సహాయక నిధి ఏర్పాటు

ఆక్వా రైతులు చెల్లించే కరెంటు చార్జీల యూనిట్ ధర రూ. 1.50 లకు తగ్గింపు

### 2) జలయజ్ఞం

రాష్ట్రంలో వృధాగా పోతున్న మిగులు జలాలను వినియోగం లోకి తీసుకురావడం ద్వారా వ్యవసాయానికి నీటి పారుదల సౌకర్యం కల్పించడం, ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం మరియు జలవనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయుచూ విద్యుత్ అవసరాలు తీర్చుకోవడం తద్వారా ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసుకోవడం ఈ పథకం యొక్క లక్ష్యం. రాష్ట్ర ప్రజలందరు ఈ పథకం క్రింద లబ్ధిదారులు.

### 3) వ్యవసాయ యాంత్రీకరణ

వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను ఎస్.సి మరియు ఎస్.టి రైతులకు 70% సబ్సిడీ ద్వారా పంపిణీ చేయుటకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా దుక్కి యంత్రాలు, దమ్ము చదును చేసే యంత్రాలు, వరి నాటు యంత్రాలు, నూర్పిడి యంత్రాలు, విత్తనం, ఎరువు పరికరాలు, కలుపు తీసే పరికరాలు మరియు సస్యరక్షణ పరికరాలు పంపిణీ చేయబడుతున్నాయి. వీటికి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారు.

### 4) బిందుసేద్యం

కుంటలలోని నీటిని రెయిన్ గన్ ద్వారా స్ప్రే చేసి పంటను ఎండిపోకుండా రెండు వారాల పాటు కాపాడవచ్చు. దీని కొరకు ఎస్.సి, ఎస్.టి రైతులకు 100% సబ్సిడీ, చిన్న, సన్నకారు రైతులకు 90% సబ్సిడీ, 5 ఎకరాలు అంతకుమించి భూమి ఉన్న రైతులకు 50% సబ్సిడీ ఇస్తారు

Vyoma.Net

## కేంద్రప్రభుత్వ పథకాలు

### 1. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (PMKSY)

వ్యవసాయ క్షేత్రాలకు జలవనరుల ఏర్పాటు, వినియోగం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరడం కొరకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా 12 లక్షల హెక్టార్లను సూక్ష్మనీటిపారుదల క్రిందకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాబోయే సంవత్సరాలలో 28.5 లక్షల హెక్టార్లకు ఈ పథకం ద్వారా సాగు నీరు అందించాలని భావిస్తున్నారు.

### 2. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన (PMFBY): ఒకే దేశం - ఒకే పథకం

**ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యాలు**

- ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి రైతుకు భీమా సౌకర్యం కల్పించడం
- వ్యవసాయాన్ని కొనసాగించేలా రైతుల యొక్క ఆదాయాన్ని స్థిరీకరించడం,
- ఆధునిక, వినూత్న విధానాలను అవలంభించే దిశగా రైతులను ప్రోత్సహించడం,
- వ్యవసాయ రంగానికి పరపతి సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం

ఈ పథకం క్రింద రైతులు ఖరీఫ్ సీజన్‌లో 2 శాతం, రబీ సీజన్‌లో 1.5 శాతం ఆహారధాన్యాలు/నూనె పంటలకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యానవన పంటలకైతే ఖరీఫ్, రబీ సీజన్ రెండింటిలోను 5 శాతం ప్రీమియం చెల్లించాలి.

**అర్హులైన లబ్ధిదారులు**

ఆయా పంటకాలాలలో గుర్తించబడిన ప్రాంతాలలో, గుర్తించబడిన పంటలను పండిస్తూ భీమా సౌకర్యం పొందాలని ఆసక్తి గల రైతులందరు

**దరఖాస్తు విధానం:** https://pmfby.gov.in నందు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనవలెను.

### 3. ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన

వ్యవసాయ రంగానికి సహకారాన్ని అందిస్తూ, వ్యవసాయ ఉత్పత్తులను ఆధునిక పద్ధతుల ద్వారా ప్రాసెసింగ్ చేయుటకు, వ్యవసాయ వ్యర్థాలు తగ్గించుటకు నిర్దేశించబడిన పథకం ఇది. ఈ పథకం క్రింద ఈ దిగువ తెల్పిన కాంపోనెంట్స్ అమలు చేయబడతాయి.

- మెగా ఫుట్ పాత్స్
- పంట సంరక్షణ మరియు అదనపు విలువ కల్పించే విధంగా శీతల గిడ్డంగులు మొదలైన సమీకృత మౌలిక వసతుల స్థాపన
- ఫుడ్ ప్రాసెసింగ్/సంరక్షణ సామర్థ్యాలను కల్పించడం/విస్తరించడం
- ఆగ్రో ప్రాసెసింగ్ సముదాయాలకు మౌలిక వసతుల కల్పన
- బాక్వార్డ్ మరియు ఫార్వర్డ్ లింకేజీల కల్పన
- ఆహార భద్రత, నాణ్యత పరిరక్షణ సదుపాయాలు

Vyoma.Net

**4. పరంపరాగత్ కృషి వికాస యోజన**

క్లస్టర్ విధానంలో సేంద్రీయ వ్యవసాయ గ్రామాలను దత్తత తీసుకోవడం ద్వారా సేంద్రీయ సాగుకు ప్రోత్సాహం ఇవ్వడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ పథకంలో 50 ఎకరాల భూమి కలిగిన, 50 మంది లేదా అంతకంటే ఎక్కువ రైతులను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేస్తారు. ఒక్కొక్క రైతుకు 3 ఏళ్ళ కాలంలో విత్తనాల కొనుగోలు మొదలు, పంటను మార్కెట్‌కు తరలించే వరకు వివిధ దశలలో ఎకరమునకు రూ.20,000/-లు వరకు ప్రయోజనం లభిస్తుంది. సాంప్రదాయ వనరుల ఆధారంగా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మరియు సేంద్రీయ ఉత్పత్తులను మార్కెట్‌కు అనుసంధానించడం కూడా జరుగుతుంది.

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు**

**1. ఈ క్రాప్ బుకింగ్ ( మీ భూమి వెబ్ పోర్టల్)**

దీని ద్వారా రైతులు తమ సర్వే నెంబరు ఆధారంగా ఎంత విస్తీర్ణంలో ఏ పంట వేశారు? ఏ పంటకు ఎంత దిగుబడి వచ్చింది? వంటి వివరాలను నమోదు చేస్తారు. తద్వారా రైతులు తమ పంటను ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా సులభంగా మార్కెట్ చేసుకోవచ్చు.

**2. పొలం పిలుస్తోంది**

ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయంలో నూతన పథకాలను అమలు చేయడం మరియు పొలలాకు వెళ్ళి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడం చేస్తారు. వారంలో 2 రోజులు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.

**3. ఇ-నామ్ (NAM)**

రైతులు వినియోగదారులకు, కొనుగోలుదారులకు నేరుగా తమ పంటను విక్రయించుకొనేందుకు వీలు కల్పించడం ఈ వేదిక యొక్క ముఖ్య ఉద్దేశ్యం. దేశ వ్యాప్తంగా 22,000 గ్రామీణ వ్యవసాయ మార్కెట్లు మరియు వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్లలో మౌలిక వసతుల అభివృద్ధి కూడా ఈ వేదిక ద్వారా నిర్వహిస్తారు.

**4. సాయిల్ హెల్త్ కార్డ్స్**

ఈ కార్డులు భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా భూసారాన్ని పెంపొందించడానికి ఉద్దేశించబడినవి. భూసార పరీక్షలు ద్వారా సదరు భూమి ఏ పంటకు అనుకూలంగా ఉన్నదో, ఆ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వినియోగించాలో తెలుపుటకు సహాయపడుతుంది.

**5. "ప్రధానమంత్రి - అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్ పథకం" (PM - AASHA)**

రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర పొందేలా చూడటం ఈ సేవ ప్రధాన ఉద్దేశ్యం. 2022 నాటికి అన్నదాత ఆదాయాన్ని రెట్టింపు చేయడం ఈ కార్యక్రమంలో ప్రధాన భాగం.

**6. ఈ పంట మొబైల్ ఆప్**

ప్రతి సంవత్సరం రైతులు ఆయా సీజన్లలో పండించే పంటలను నమోదు చేయడానికి ఉపయోగిస్తారు. ఈ మొబైల్ ఆప్ ను రెవిన్యూ శాఖ, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

Vyoma.Net

7. రైతు సేవ మొబైల్ ఆప్

ఈ ఆప్ ద్వారా రైతులకు వ్యవసాయం కొరకు అవసరమైన 17 రకాల అంశాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడం జరుగుతుంది.

## పశు సంవర్ధక శాఖ

**రాష్ట్రప్రభుత్వ పథకాలు**

**1) గోకులం/మినీ గోకులం**

పాడి, పశుపోషణ నుండి దూరమవుతున్న రైతులను ఆ దిశగా మళ్ళించి, తద్వారా పాల ఉత్పత్తి పెంపొందించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.

**2) గొర్రెలకు, మేకలకు మరియు పాడి పశువులకు భీమా పథకం**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు **

**1) సంచార పశువైద్య సేవలు**

విభాగానికి ఒకటి చొప్పున 45 పశు సంరక్షణ విభాగాలలో పశు సంచార వైద్య సేవలను అందిస్తున్నారు. ఈ పథకానికి 100 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

**2) గోపాల మిత్ర కేంద్రాల వద్ద సంతానోత్పత్తి క్యాంపులు**

ఆంధ్రప్రదేశ్ పశు సంపద అభివృద్ధి ఏజెన్సీ (ఎ.పి.ఎల్.డి.ఎ) ద్వారా కృత్రిమ గర్భాధారణ ద్వారా పశువులు మరియు గేదెలు సంతానోత్పత్తిని వృద్ధి చేయుట

Vyoma.Net

## సంక్షేమం

**రాష్ట్రప్రభుత్వ పథకాలు**

**1) వై.ఎస్.ఆర్ భీమా**

ఈ పథకం క్రింద ప్రమాదవశాత్తు లేదా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.5 లక్షలు చెల్లించడం జరుగుతుంది.

SC, ST, BC మరియు మైనారిటీ కుటుంబాల దరఖాస్తు మేరకు (సహజ/ప్రమాదవశాత్తు సంభవించిన మరణాలకు) భీమా సౌకర్యం అందిస్తారు.

ప్రతి జిల్లాలో భీమా కాల్ సెంటర్ ఏర్పాటు చేయబడి 155214 అనే నెంబరును అందుబాటులోనికి తీసుకురావడం జరిగింది.

సంఘటన నమోదైన 24 గం॥ లోపుగా తక్షణ సహాయం రూ.5,000/-లు చెల్లింపు.

**సహజ మరణం క్లెయిమ్ కొరకు అవసరమైన పత్రాలు :**

1. క్లెయిమ్ దరఖాస్తు పత్రము (భీమా మిత్ర దగ్గర లభించును)

2. మరణించిన వ్యక్తి యొక్క ఆధార్ కార్డు

3. మరణ ధృవీకరణ పత్రము (సంబంధిత శాఖ వారు ఆన్‌లైన్‌లో పంపిస్తారు)

4. నామినీ యొక్క ఆధార్ కార్డు

5. నామినీ బ్యాంకు ఖాతా పాస్ పుస్తకం కాపీ.

**ప్రమాద మరణం క్లెయిమ్ కొరకు అవసరము అయిన పత్రాలు :**

పైన తెలియజేసిన పత్రాలకు అదనముగా (6) ఎఫ్.ఐ.ఆర్ (7) శవ పంచనామా (8) శవ పరీక్ష నివేదిక (9) పోలీసు ఫైనల్ రిపోర్టు (అనుమానస్పద ప్రమాదాలలో) పోలీస్ శాఖ వారు, వైద్య మరియు ఆరోగ్య శాఖ వారు ఈ పత్రాలన్నీ ఆన్‌లైన్‌లో పంపిస్తారు.

**2) వై.ఎస్.ఆర్. భరోసా**

- ప్రస్తుతం ఉన్న పింఛన్ల వయస్సు 65 నుండి 60కి తగ్గించడం జరుగుతుంది.
- అవ్వతాతలకి ఫించను రూ.2,000/-ల నుండి రూ.3,000/-లు పెంచుకుంటూ పోవడం జరుగుతుంది.
- వికలాంగులకు రూ.3,000/-లు పింఛను చెల్లింపు.

**3) షెడ్యూల్ తెగల సంక్షేమము (సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ) ద్వారా అమలయ్యే పథకములు)**

**ఎ) కన్జర్వేషన్ కమ్ డెవపల్‌మెంట్ ప్రోగ్రాం (CCDP )**

పెరటి తోటల పెంపకం, కోళ్ళ పెంపకం, పారిశుద్ధ్యం మొదలైన అంశాలకు చెందిన కార్యక్రమాలను 100 శాతం సబ్సిడీతో అమలుచేస్తారు. ఇది పి.వి.టి.జిలకు మాత్రమే వర్తిస్తుంది.

**బి) ట్రైకార్**

గిరిజన ఆదాయం మరియు జీవన ప్రమాణాలు, నైపుణ్యాలు పెరుగుదల కొరకు ఆర్థిక సహాయం అందించడం మరియు శిక్షణలు, ఉద్యోగాల కల్పన చేయుచున్నారు.

**సి) ఉపకార వేతనాలు**

పోస్ట్ మెట్రిక్ - ఐ.టి.ఐ నుండి పి.హెచ్.డి - మొత్తము ట్యూషన్ ఫీజు, ఉపకార వేతనాలు ప్రతి నెలా చెల్లించడం జరుగుతుంది. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ (9వ మరియు 10వ తరగతి వరకు - హాస్టల్‌లో ఉన్న ఒక్కొక్కరికి రూ.4,500/-లు, డే స్కాలర్స్‌కు రూ.2,250/-లు, సాధారణ విద్య - 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు - డే స్కాలర్ విద్యార్థులకు బాలురకు రూ.1000/- బాలికలకు రూ.1500/- సంవత్సరానికి చెల్లించడం జరుగుతుంది.

**డి) గిరిజన పాఠశాలల్లోని విద్యార్థులకు సౌకర్యాల కల్పన**

ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా భోజన మరియు వసతి సౌకర్యంతో పాటు వారు చదువుకోడానికి మరియు నివసించడానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ఉదా : బట్టలు, పుస్తకాలు, బ్యాగులు వంటివి ఉచితంగా ఇవ్వడం జరుగుతోంది.

Vyoma.Net

ఇ) గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ

గిరిజన యువతలో నైపుణ్య అభివృద్ధి పెంచుటకు శిక్షణా కార్యక్రమాలు కోసం 24 యువజన శిక్షణా కేంద్రాలు (వైటీసీలు) ఏర్పాటు చేసి వీరికి శిక్షణ ఇచ్చిన తరువాత వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించడం జరుగుతుంది. జాబ్‌మేళాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనా, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకై ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతోంది.

4) షెడ్యూల్ కులముల సంక్షేమం

ఎ) ఉపకార వేతనములు

కుటుంబ ఆదాయం రూ.2,00,00/- లోపు ఉన్న వారికి పోస్టు మెట్రిక్ - ఐ.టి.ఐ నుండి పి.హెచ్.డి వరకు మొత్తం ట్యూషన్ ఫీజు, ఉపకార వేతనాలు ప్రతి నెలా చెల్లించడం జరుగుతుంది. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ (9వ తరగతి 10వ తరగతి వరకు హాస్టల్‌లో ఉన్న ఒక్కొక్కరికి సుమారు రూ.7,000/- డే స్కాలర్ కు రూ.3000/-లు. సాధారణ విద్య - 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు డే స్కాలర్ విద్యార్థులకు సంవత్సరానికి బాలురకు సుమారుగా రూ.1000/-, బాలికలకు రూ.1500/-లు

బి) స్వయం ఉపాధి పథకములు

యూనిట్ విలువ రూ.50,000/- నుండి రూ.2,00,000/- వరకు సబ్సిడీ యూనిట్ విలువలో 60% కానీ రూ.1,00,000/-లు కానీ ఏది తక్కువ అయితే అది. యూనిట్ విలువలో సబ్సిడీ పోను మిగిలినది బ్యాంకు ఋణం.

5) వెనుకబడిన తరగతుల సంక్షేమం

ఎ) బి.సి అభ్యుదయ పథకము

ఈ పథకం క్రింద తెల్పిన విధముగా పట్టణ ప్రాంతాలలో వ్యక్తిగత ఋణం కింద 50% సబ్సిడీతో అమలు అవుతుంది. 2 లక్షలు లోను దాటినప్పటికీ సబ్సిడీ క్రింద ఒక లక్ష రూపాయలు మాత్రమే వస్తుంది.

బి) మార్జిన్ మనీ స్కీం

ఈ పథకం క్రింద తెలిపిన విధముగా గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తిగత ఋణం క్రింద 50% సబ్సిడీతో అమలు అవుతుంది. 2 లక్షలు లోను దాటినప్పటికీ సబ్సిడీ క్రింద ఒక లక్ష రూపాయలు మాత్రమే వస్తుంది.

6) మైనారిటీల సంక్షేమం

ఎ) ఇమామ్‌లు, మ్యూజిన్లకు గౌరవ వేతనం

మసీదు మరియు దర్గాలలో ఉండే ఇమామ్‌లు, మ్యూజిన్లకు గౌరవ వేతనాలు ఇచ్చేందుకు వినూత్న పథకం తెచ్చారు. నెలకు ఇమామ్‌కు రూ.5 వేలు, మ్యూజిన్‌కు రూ.3 వేలు ఇస్తున్నారు.

బి) హజ్ యాత్రకు వెళ్ళదలచుకున్నవారికి ఆర్థిక సహాయం

సి) హోలీ లాండ్ యాత్రకు వెళ్ళే వారికి ఆర్థిక సహాయం

Vyoma.Net

**7) బ్రాహ్మణ సంక్షేమం**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ (ఎ.బి.సి) బ్రాహ్మణ సమాజంలోని బలహీనమైన మరియు అట్టడుగు వర్గాల అభివృద్ధి మరియు సంక్షేమము కొరకు పని చేయడం జరుగుతున్నది. విద్య, నైపుణ్యం, అభివృద్ధి మెరుగుపరచేందుకు వివిధ రంగాల్లో ప్రత్యేకమైన పథకాలు మరియు కార్యక్రమాల ద్వారా సేవలు అందిచబడుతున్నాయి.

**8) కాపు సంక్షేమం**

కాపుల అభ్యున్నతి కోసం 4.16 లక్షల మందికి లబ్ధి చేకూరేలా కాపుల సంక్షేమ అభివృద్ధి పథకాల కొరకు ఏర్పాటు చేశారు.

**9) పాస్టర్లు & అర్చకుల గౌరవ వేతనాలు, జీతాలు వగైరా**

చర్చి పాస్టర్లకు రూ.5,000/-ల గౌరవ వేతనము. దేవాలయాల అర్చకులకు జీతములు మరియు ధూప, దీప, నైవేద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయము

**10) ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకం**

ఇతర దేశాలలో ఉద్యోగాలు చేసేవారికి, చదువుకునే వారికి ఈ పథకం వర్తిస్తుంది.ఉద్యోగులు రూ.180/-లు, విద్యార్థులు రూ.75/-లు ప్రీమియం చెల్లించాలి. ఇందులో నమోదైన వారు ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగవైకల్యానికి గురైన రూ.10 లక్షలు పరిహారంగా చెల్లిస్తారు.

**కేంద్రప్రభుత్వ పథకాలు**

**1. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన**

బ్యాంకు అకౌంట్ కలిగి, 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఏ కారణంతోనైనా మరణిస్తే రూ.2 లక్షల భీమా మొత్తం బాధిత కుటుంబానికి చెల్లించడం జరుగుతుంది. ఈ పథకం క్రింద ప్రీమియంగా లబ్ధిదారుని ఖాతా నుండి సంవత్సరానికి రూ.330/-లు ఆటోమేటిక్‌గా తగ్గించడం జరుగుతుంది. అదేవిధంగా రిస్క్ కవరేజి కోసం లబ్ధిదారుడు ప్రతి సంవత్సరం ఈ పథకం కొరకు బ్యాంకు వారికి ఆప్షన్ ఇవ్వవలసి వుంటుంది.

**2. ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన**

బ్యాంకు అకౌంట్ కలిగి, 18 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి ఈ భీమా వర్తిస్తుంది. ఈ పథకం క్రింద ప్రీమియంగా లబ్ధిదారుని ఖాతా నుండి సంవత్సరానికి రూ.12/-లు ఆటోమేటిక్‌గా జూన్ 1వ తేదీన లేదా అంతకుముందే తగ్గించడం జరుగుతుంది. పేదలకు తక్కువ ప్రీమియంతో ప్రమాద భీమా కల్పించడం ఈ భీమా లక్ష్యం. అదేవిధంగా రిస్క్ కవరేజి కోసం లబ్ధిదారుడు ప్రతి సంవత్సరం ఈ పథకం కొరకు బ్యాంకు వారికి ఆప్షన్ ఇవ్వవలసి వుంటుంది.

భీమా సౌకర్యం వివరాలు

ఎ) ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2,00,000/-లు

బి) ప్రమాదంలో పూర్తి అంగ వైకల్యం సంభవిస్తే రూ.2,00,000/-లు

సి) ప్రమాదంలో పాక్షిక అంగవైకల్యం సంభవిస్తే రూ.1,00,000/-లు చెల్లించబడుతుంది.

Vyoma.Net

3. **అటల్ పెన్షన్ యోజన**

- బ్యాంకు అకౌంట్ కలిగి, అంసంఘటిత రంగాలలో పనిచేస్తున్న పేద కార్మికులకు ఆదాయ భద్రతను కల్పించడం ద్వారా వృద్ధాప్యంలో జీవితాన్ని కొనసాగించడానికి కనీస పెన్షను అందించే పథకం.
- 18 ఏళ్ళ వయస్సు నుండి 40 సంవత్సరముల వయస్సు గల వారు ఈ పథకానికి అర్హులు.
- ఈ పథకం క్రింద లబ్ధిదారులకు నెలకు కనీసం రూ.1000/-లు నుండి రూ.5,000/-లు ఫించనుగా చెల్లించబడుతుంది.
- కేంద్రప్రభుత్వం 50% ప్రీమియంను లేదా సంవత్సరానికి రూ.1000/-లు (ఏది తక్కువైతే అది) చెల్లిస్తుంది.
- ప్రతి లబ్దిదారునికి 60 సంవత్సరాలు నిండిన తరువాత మాత్రమే ఈ పథకం క్రింద పింఛను చెల్లించబడుతుంది.
- ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే 60 సంవత్సరాలు పూర్తికాకుండా కూడా ఫించను చెల్లించబడుతుంది.
- లబ్దిదారుడు ఈ పథకం క్రింద లబ్ధిదారుడు మరణించినట్లయితే భార్య/భర్తకు, ఇద్దరు మరణించిన సందర్భంలో ఫించను కొరకు చెల్లించిన మొత్తాన్ని నామినీకి అందజేయడం జరుగుతుంది.

4. **ప్రధానమంత్రి వయ వందన యోజన**

60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్‌లకు లబ్ది చేకూరేలా ఈ పథకం క్రింద కనీసం రూ.1,50,000/-ల నుండి గరిష్టం రూ.7,50,000/-ల వరకు సింగిల్ ప్రీమియంగా చెల్లించినపుడు కనీస పెన్షను రూ.1000/-ల నుండి గరిష్ట పెన్షన్ రూ.5,000/-ల వరకు (ప్రతీనెలా) అనగా ప్రీమియం మొత్తంపై కనీసం 8% సంవత్సరానికి ఫించనుగా చెల్లించబడుతుంది. ఈ పథకం నిర్వహణ భారతీయ జీవిత భీమా సంస్థలకు అప్పగించారు. 

6. **జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్)**

బి.పి.ఎల్ కుటుంబాలలో సంపాదించే వ్యక్తి మరణించినచో ఆ కుటుంబ సభ్యులు రూ.20,000/-ల వరకు ప్రయోజనం పొందేలా ఈ పథకం లక్ష్యం. 18 నుండి 64 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులు.

7. **రాష్ట్రీయ వయోశ్రీ యోజన**

ఈ పథకం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉండి, 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు సహాయక సామాగ్రి మరియు పరికరాల (చేతి కర్రలు, మోచేతి కర్రలు, వాకర్లు, ట్రైపాడ్స్/క్వాడ్ పాడ్స్, వినికిడి యంత్రాలు, చక్రాల కుర్చీలు, కళ్ళద్దాలు మరియు కట్టుడు పళ్ళు) ను ఉచితంగా అందిస్తారు.

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు**

1. **గిరి సేవ (ఇంట్రిగ్రేటెడ్ డిజిటల్ సర్వీసెస్ డెలివరీ సిస్టమ్)**

ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు అన్ని రకాల పౌర సేవలను వారి ముగింటలోనికి తీసుకుని వెళ్ళుటకు రాష్ట్రంలోని ఏడు ఐ.టి.డి.ఎల పరిధిలో 539 గిరి సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

Vyoma Net

2. ప్రధానమంత్రి జన్-ధన్ యోజన

దేశములోని గ్రామీణ, పట్టణ ప్రాంతములలో అన్ని పేద కుటుంబాలకు ఆర్థిక సేవలందించి సమ్మిళిత అభివృద్ధిని సాధించుటకు ఈ పథకము ఉద్ధేశించబడినది. ఈ పథకం క్రింద అన్ని కుటుంబాలు జీరో బ్యాలన్సు బ్యాంకు ఖాతాలు తెరుచుట ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలకు చెందిన లబ్ధిని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమచేయడం సాధ్యపడుతుంది.

3) ప్రజా పంపిణీ వ్యవస్థ

రాష్ట్రంలో బి.పి.ఎల్ రేఖకు దిగువనున్న వారికి తెలుపు రంగు రేషన్ కార్డులను అందించడం ద్వారా ప్రతి నెలా నిత్యావసర సరుకులను నామమాత్రపు ధరకు అందించడం జరుగుతుంది. మొత్తం 29,054 చౌకధరల దుకాణాలు ఉండగా అందులో 132 లక్షలు తెల్ల రేషన్ కార్డులు అమలులో ఉన్నాయి.

అన్నపూర్ణ కార్డుల ద్వారా ఎటువంటి ఫించను మంజూరు కాని సీనియర్ సిటిజన్లకు 10 కేజీల బియ్యం ఉచితంగా ఇవ్వబడుతుంది.

అంత్యోదయ కార్డుల ద్వారా నిరుపేద కుటుంబాల ఆహార ప్రయోజనం నిమిత్తం కేజీ రూ.2/లకు 35 కేజీలు బియ్యం సరఫరా చేయబడుతుంది.

4) సుగమ్య భారత్ అభియాన్

దేశంలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ భవనాలు (స్కూల్స్, హాస్పటల్స్, పబ్లిక్ పార్కులు, కార్యాలయాలు వగైరా), రవాణా సౌకర్యాలు, సమాచార మరియు భావ ప్రసార మాధ్యమాలను వారికి అనువుగా ఉండేలా తీర్చిదిద్దడం.

## స్త్రీ-శిశు సంక్షేమం

రాష్ట్రప్రభుత్వ పథకాలు

1. వై.ఎస్.ఆర్ చేయూత

ఈ పథకం క్రింద 45 సం॥ నిండిన ఎస్.సి, ఎస్.టి, బి.సి మరియు మైనారిటీ వర్గాలకు చెందిన అక్కలకు రూ.75,000/-లు ఆర్థిక సహాయం అందిస్తారు.

2. వై.ఎస్.ఆర్. ఆసరా

స్వయం సహాయక బృందాలలో నమోదైన మహిళ పొదుపు సంఘాల ఋణాల మొత్తం సొమ్మును నాలుగు దశలుగా ప్రభుత్వమే నేరుగా చెల్లించడం జరుగుతుంది. సున్నా వడ్డీకే ఋణాల ఇవ్వడం జరుగుతుంది. ఈ ఋణాల తాలూకూ వడ్డీని ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుంది.

3. దీవెన

మాతృ శిశు మరణాలను అరికట్టేందుకు బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించారు. రిలయన్స్, ఓ.ఎన్.జి.సి సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో అమలు జరుగుతుంది.

Vyoma.Net

4. వై.ఎస్.ఆర్. పెళ్ళి కానుక

రాష్ట్రములోని నిరుపేద కుటుంబాలలో ఆడపిల్లల వివాహ కార్యక్రమము భారం కాకుండా మరియు పెళ్ళి కుమార్తె పెళ్ళి అయి అత్తవారింటికి వెళ్ళిన తరువాత కూడా అభద్రతా భావంతో ఉంచకుండా ఉండేటందుకు గాను పెళ్ళి కానుక పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా పేదింటి ఆడపిల్లలకు సహాయం చేయడం ద్వారా అండగా ఉండటమే కాక బాల్య వివాహాలు నిలుపుదల చేసేందుకు మరియు వివాహం రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వధువుకి రక్షణ కల్పించడం పెళ్ళి కానుక పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం

5. అమృతహస్తం

ఈ కార్యక్రమము ద్వారా అంగనన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు మరియు బాలింతలకు ఒక పూట పూర్తి భోజన సదుపాయాన్ని కల్పిస్తోంది.

కేంద్రప్రభుత్వ పథకాలు

1. బేటీ బచావో - బేటీ పడావో

ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉన్న 100 జిల్లాలలో బాలికల సంఖ్య పెరిగే విధంగా చూడటం. 5 సంవత్సరాలలోపు సంభవించే శిశు మరణాల రేటు 8 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం. బాలికలకు పౌష్టికాహారం అందించడం, ప్రతీ తరగతిలోను బాలికల సంఖ్య పెరిగేలా చూడటం. అన్ని స్కూళ్ళలో బాలికల కోసం ప్రత్యేక టాయ్‌లెట్స్‌లను కట్టించడం మరియు ఆడపిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడం ఈ పథకపు ప్రధాన లక్ష్యాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ పథకం కడప జిల్లాలో మాత్రమే అమలు చేయబడుతుంది.

2. ఉడాన్

ఈ పథకం క్రింద పేరొందిన ఇంజనీరింగ్ సంస్థలలో విద్యను అభ్యసించాలనే అభిలాష కలిగిన 11, 12 తరగతులు చదివే బాలికలకు ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ సౌకర్యాల ద్వారా ఉచితంగా వారంతపు తరగతులను నిర్వహిస్తారు. మెరిట్ ఆధారంగా విద్యార్థులను వారాంతపు తరగతులకు ఎంపిక చేస్తారు. వార్షికాదాయం 6 లక్షల లోపు ఉన్న కుటుంబాల వారికి ఈ పథకం వర్తిస్తుంది.

3. సుకన్య సమృద్ధి యోజన

10 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన ఇద్దరు బాలికల పేరున తల్లిదండ్రులు ప్రారంభించే పొదుపు పథకం. ఒక బాలిక పేరున ఒక ఖాతా మాత్రమే తెరవాలి. ఈ ఖాతా యొక్క కాలపరిమితి 21 సంవత్సరాలు లేదా 18 సంవత్సరాలు నిండిన తరువాత వివాహం అయ్యే వరకు ఈ ఖాతా నందు ప్రతి ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.250/-ల నుండి గరిష్టం రూ.1,50,000/-ల వరకు మొత్తంగా ఖాతా తెరవబడిన తేదీ నుండి 15 సంవత్సరాల పాటు చెల్లించవలసి వుంటుంది. ఈ పథకం క్రింద పెట్టుబడిపై లభించే వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించి ప్రతీ త్రైమాసికంలో సమీక్షిస్తుంది.

Vyoma Net

4. **కిశోర బాలికల పథకం (సబల)**

ఈ పథకం క్రింద 11 నుండి 18 సంవత్సరాల వయస్సు కలిగిన కిశోర బాలికల యొక్క పౌష్టికాహార మరియు ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరచడం, ఇంటిని చక్కదిద్దుకొనే నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలు మరియు వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వారిని సాధికారపరచడం. అంతేకాకుండా ఈ పథకం క్రింద బడి బయట ఉన్న ఆడపిల్లలను బడికి పంపించడం లేదా అనియత విద్యను అందించడం జరుగుతుంది.

5. **జననీ సురక్షా యోజన**

మాతా శిశు మరణాలను నివారించే లక్ష్యంతో ఆసుపత్రులలో పురుడు పోసుకొనే గర్భిణీ స్త్రీలకు పురిటి ఖర్చులకు గాను ఏకకాలపు నగదు ప్రోత్సాహకమును రూ.700/-లు ఈ పథకం క్రింద అందిస్తారు. ఈ పథకం క్రింద లబ్ది పొందడానికి పురుడు పోసుకొనే గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా బి.పి.ఎల్ కుటుంబానికి చెందినవారై యుండాలి.

6. **ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన**

ఈ పథకము క్రింద గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం లోపం వలన వచ్చే అనారోగ్యాల నుంచి సరంక్షించేందుకు. ఈ పథకంలో గర్భిణీగా పేరు నమోదు చేసుకొన్న వారికి మొదటి విడతలో రూ.1000/-లు, ఆరు నెలల గర్భిణీగా క్లెయిమ్ చేసిన తరువాత రూ.2,000/-లు కాన్పు జరిగిన తరువాత రూ.1000/-లు, మొదటి విడత మూడు టీకాలు వేయించిన వారికి రూ.2,000/-లు మొత్తం రూ.6,000/-లు ప్రయోజనం అందజేస్తారు.

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు**

1. **తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్**

జి.పి.ఎస్ వ్యవస్థ కలిగిన 297 వెహికల్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు గర్భిణీ స్త్రీలను సమయానికి చేర్చి ప్రసవం తర్వాత తల్లి బిడ్డలను క్షేమంగా ఇంటికి చేర్చడం. ఎం.ఎం.ఆర్, ఐ.ఎం.ఆర్ లను తగ్గించే లక్ష్యంతో గర్భిణీ స్త్రీలు, శిశువులకు అవసరమయ్యే అత్యవసర సేవల కొరకు ప్రభుత్వం ఈ 24 గంటల కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది.

2. **మహిళా మాస్టర్ హెల్త్ చెకప్**

మహిళలకు సంబంధించిన నోరు, రొమ్ము క్యాన్సర్, థైరాయిడ్ వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందించుటకు ఉద్దేశించబడిన సేవ.

3. **ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్**

శిశు మరణాలు, మాతృ మరణాలు తగ్గించుట కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత గైనకాలజీ పరీక్షలు నిర్వహించడం, కాన్పుకు ముందు మరియు తరువాతి వైద్య సేవలను అందించడం.

4. **మిషన్ - ఇంద్రధనుష్**

రెండు సంవత్సరాలలోపు పిల్లలకు, గర్భిణీ స్త్రీలందరికి ఎనిమిది రకాల నివారించదగు వ్యాధుల నుండి రక్షణ కల్పించుటకు పూర్తి స్థాయిలో వ్యాధి నిరోధక టీకాలను ఇప్పించుట.

Vyoma.Net

# వైద్య మరియు ఆరోగ్యం

## రాష్ట్రప్రభుత్వ పథకాలు

### 1. ఆరోగ్యశ్రీ

- వ్యాధి ఏదైనా చికిత్స ఖర్చు రూ.1000/-లు దాటితే ప్రభుత్వమే చెల్లిస్తుంది.
- చికిత్స ఎక్కడ చేయించుకున్నా ఖర్చు ఎంతైనా ఆరోగ్యశ్రీ వర్తింపచేయబడుతుంది.
- దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రతి నెల రూ. 10,000/-లు పింఛను అందించబడుతుంది.
- చికిత్స తరువాత విశ్రాంతి సమయంలో ఆర్థిక సహాయం అందించబడుతుంది.

### 2. కుటుంబ నియంత్రణ ప్రోత్సాహకం

ఒకరు లేదా ఇద్దరు పిల్లలతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి వాసెక్టమి అయితే రూ. 1100/-లు, ట్యూబెక్టమి అయితే (బి.పి.ఎల్ కుటుంబాలకు మాత్రమే) రూ.700/-లు ప్రోత్సాహకం ఈ పథకం ద్వారా ఇవ్వబడుతుంది.

### 3. కుటుంబనియంత్రణ భీమా పథకం

కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేసే సమయంలో ప్రమాదంతో మరణించిన వారికి ఈ భీమా వర్తింపచేయబడును. ఆపరేషన్ జరిగిన 7 రోజుల లోపు మరణించినా రూ.2 లక్షలు, 8-30 రోజుల లోపు మరణించినా రూ.50,000/-లు, ఆపరేషన్ విఫలమైన సందర్భంలో రూ.25,000/-లు మంజూరు చేయబడును.

Vyoma.Net

## కేంద్రప్రభుత్వ పథకాలు

### 1. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (PM-JAY) పథకం

దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రతీ కుటుంబానికి గరిష్టంగా రూ. 5 లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పించడంతో పాటు దేశ వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం. ఎస్.ఇ.సి.సి డేటా నందలి అన్ని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుంది. సీనియర్ సిటిజన్లు, మహిళలు మరియు బాలికలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అన్ని గుర్తించబడిన ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో అవసరమైన సమయాలలో ఉచిత వైద్య సేవలు అందించబడతాయి. ఈ పథకం క్రింద 1350 మెడికల్ ప్యాకేజీల క్రింద వివిధ సేవలు అందించబడతాయి. ఈ పథకం క్రింద సేవలు పొందడానికి నిర్దేశించబడిన 24×7 హెల్ప్‌లైన్ నెంబరు 14555.

### 2. ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన

పేద ప్రజల ఆరోగ్య సేవల విషయంలో నాణ్యతను పెంచుట కొరకు సూపర్ స్పెషాలిటీ బ్లాకులు నిర్మించుట, ఎయిమ్స్ వంటి సంస్థలు స్థాపించుట వంటి అవస్థాపనా సదుపాయాలను కల్పించుట ఈ పథకం ఉద్దేశ్యం.

**3. రాష్ట్రీయ - స్వాస్థ్య భీమా యోజన**

ఈ పథకం క్రింద పేద కుటుంబాలలో గరిష్టంగా ఐదుగురు కుటుంబ సభ్యుల వరకు సంవత్సరానికి రూ.30,000/-లను ఆసుపత్రి ఖర్చుల క్రింద మంజూరు చేస్తారు. అదేవిధంగా విజిట్‌కు రూ.100/-లు చొప్పున గరిష్టంగా రూ.1000/-ల వరకు రవాణా ఖర్చుల క్రింద కూడా చెల్లిస్తారు. ఈ పథకం క్రింద చెల్లించే భీమా మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో భరిస్తాయి. లబ్ధిదారులు నమోదు సమయంలో కుటుంబానికి రూ.30/-లు మాత్రం చెల్లించాలి.

**4. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్**

ఈ పథకం క్రింద సున్నా నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో సంభవించే జనన లోపాలు, వ్యాధులు, పెరుగుదల లోపాలు, అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఏర్పడే వైకల్యాలను సకాలంలో గుర్తించి అందుకు తగిన విధంగా వైద్యసేవలను అందిస్తారు.

**5. నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ స్కీమ్**

దేశంలోని పేద మరియు బలహీన కుటుంబాలకు సంవత్సరానికి రూ.5 లక్షల వరకు ద్వితీయ, తృతీయ తరహా వైద్య సేవలకు ఖర్చును భరించేలా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు సేవలను పొందవచ్చు.

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు**

**1. 108 అంబులెన్స్ సేవలు**

రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర సమయాలలో ప్రాథమిక చికిత్సను అందించి గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించుటకు నిర్దేశించబడిన 24×7 సేవలు.

**2. సంచార వైద్య సేవలు (104)**

రాష్ట్రంలోని 13,903 గ్రామాలకు నెలలో ఒక రోజు తప్పనిసరిగా వెళ్ళి వైద్య సేవలు, సలహాలు అందించుటకు ఉద్దేశించబడిన పథకం. మారుమూల ప్రాంతాలకు కూడా నిరంతరాయంగా మెరుగైన వైద్యం అందించుటకు ఏర్పాటు చేయబడిన పథకం.

**3. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రాలు :**

ప్రజలకు సరసమైన ధరలకు, నాణ్యమైన మందులను అందచేయుటకు ఏర్పాటు చేయబడిన జనరిక్ మందుల కేంద్రములు.

Vyoma.Net

# విద్య

## రాష్ట్రప్రభుత్వ పథకాలు

1. **అమ్మఒడి**

   పేదింట పిల్లల చదువులకు ఏ తల్లి భయపడనవసరం లేకుండా, పిల్లలను బడికి పంపిన ప్రతీ తల్లికి సంవత్సరానికి రూ.15,000/-లు ఈ పథకం క్రింద అందజేయబడతాయి.

2. **బడికొస్తా**

   బాలికలు బడి మానివేయకుండా ఉన్నత చదువులను కొనసాగించేందుకు 9వ తరగతి బాలికలకు ఉచితంగా సైకిల్‌ను ఈ పథకం క్రింద అందిస్తారు.

3. **అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి**

   ఈ పథకం క్రింద షెడ్యూలు కులాలకు చెందిన విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఒక్కొక్కరికి రూ.10,00,000/-లు వరకు ఆర్థిక సహాయం రెండు విడతలుగా అందించబడుతుంది.

4. **విద్యోన్నతి పథకం**

   విద్యోన్నతి పథకం ద్వారా షెడ్యూల్డు తెగల విద్యార్థులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందడానికి అనగా సివిల్ సర్వీసెస్ (ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్) కోర్సుల నిమిత్తం ప్రత్యేక శిక్షణ కొరకు ప్రతి విద్యార్థికి రూ.1.10 లక్షలు మంజూరు చేస్తారు.

5. **విదేశీ విద్య పథకం**

   ఈ పథకం ద్వారా మైనారిటీ వర్గానికి చెందిన విద్యార్థులకు వైద్య వృత్తికి సంబంధించిన గ్రాడ్యుయేషన్ మరియు పోస్టు గ్రాడ్యుయేషన్ (యం.ఎస్, యం.డి మరియు యం.బి.బి.ఎస్) విద్యను విదేశాలలో చదువుటకు చక్కటి అవకాశము కల్పించారు.

6. **విదేశీ విద్యాదరణ**

   ఈ పథకం ద్వారా వెనుకబడిన తరగతుల విద్యార్థులు విదేశీ విశ్వ విద్యాలయాలలో ఉన్నత చదువులు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవడానికి ప్రతీ విద్యార్థికి ఆర్థిక సహాయం కింద రూ.1,00,000/-లు ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

7. **ఫీజు రీయింబర్స్‌మెంట్**

   ఈ పథకం క్రింద పేద విద్యార్థుల చదువుకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు వసతి మరియు భోజన సౌకర్యాల కోసం అదనంగా ఏటా ప్రతి విద్యార్థికి రూ.20,000/-లను చెల్లిస్తారు.

VyomaNet

**కేంద్రప్రభుత్వ పథకాలు**

**1. సర్వ శిక్షా అభియాన్**

సార్వజనీన ప్రాథమిక విద్యను రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో దేశంలోని 6 నుండి 14 సం॥ వయస్సు గల బాలలందరికీ అందజేసేందుకు ఈ పథకం ఉద్దేశించబడినది. అర్హతగల పిల్లలందరినీ నమోదు చేసి ప్రాథమికోన్నత పాఠశాల విద్య పూర్తయ్యే వరకు కొనసాగేటట్లు చూడటం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో కూడా 25% సీట్లను పేద విద్యార్థుల కోసం కేటాయించేలా చూస్తుంది. అవసరమైన ప్రాంతాలలో క్రొత్త స్కూళ్ళ ఏర్పాటు మరియు ప్రస్తుతం ఉన్న స్కూళ్ళలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, కంప్యూటర్ విద్యను కూడా ఈ పథకం క్రింద చేపట్టడం జరుగుతుంది. అదేవిధంగా ఈ పథకం క్రింద బాలికలు మరియు విభిన్న ప్రతిభావంతుల విద్యపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది.

**2. మధ్యాహ్న భోజన పథకము**

పాఠశాలలోని విద్యార్థులందరికి స్కూలు నిర్వహించబడే దినాలలో సమతుల పోషకాహారాన్ని (25 నుండి 30 గ్రా॥ పప్పుదినుసులు, 65 నుండి 70 గ్రా॥ కూరగాయలు, 10 గ్రా॥ క్రొవ్వు పదార్థాలు) అందిచే విధంగా మధ్యాహ్న భోజనంను అందిస్తారు.

**3. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్**

మాధ్యమిక విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు, నాణ్యతను పెంచేందుకు 9, 10 తరగతులలో నమోదు నిష్పత్తిని 75 శాతంనకు పెంచుట దీని ముఖ్య ఉద్దేశ్యం

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు**

**1. మెట్రిక్ అనంతరం వసతి గృహములు**

వెనుకబడిన తరగతుల విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల విద్యను ప్రోత్సహించే ఉద్దేశ్యముతో నియోజక వర్గానికి ఒక వసతి గృహాన్ని ఏర్పాటు చేయడమైనది. మరియు ఇందు ప్రతి విద్యార్థికి నెలకు రూ.1050/-లు భోజనము కొరకు ఇవ్వడం జరుగుతుంది.

**2. ప్రీ మెట్రిక్ విద్యార్థులకు వసతి గృహములు మరియు సౌకర్యం**

పథకం వివరాలు : 10వ తరగతి లోపు చదివే వెనుకబడిన తరగతుల విద్యార్థులకు వసతిగృహములలో చేరునపుడు ప్రతి సంవత్సరం ఉచిత భోజనం, వసతి సౌకర్యములు కల్గించడంతో పాటు 3 జతల యూనిఫారం ఒక జత సాధారణ బట్టలు, ఒక బెడ్డింగ్ సెట్టు(దుప్పటి, కార్పెట్), నోట్ పుస్తకాలు, టెక్ట్స్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌తో పాటు ప్లేటు, గ్లాసు, ట్రంకు పెట్టె ఇవ్వడం జరుగుతుంది.

**3. స్టడీ సర్కిల్**

వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతీ, యువకులు పోటీ పరీక్షలలో ఇతర వారితో సమానంగా ఉద్యోగావకాశాలు పొందేందుకు గాను ఉచిత కోచింగ్ "స్టడీ సర్కిల్" నందు ఇవ్వడం జరుగుతుంది.

Vyoma.Net

4. ఏకలవ్య ఆదర్శ రెసిడెన్షియల్ పాఠశాలలు

గిరిజన తెగ పిల్లలకు వారికి అందుబాటులో నాణ్యమైన విద్యను అందించడం ఈ పథకం ఉద్దేశ్యం. 50 శాతానికి పైగా గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాలలో ఈ పాఠశాలలను నవోదయ పాఠశాలల తరహాలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

5. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలు

ఎస్.సి, ఎస్.టి, ఓ.బి.సి మరియు మైనారిటీ కమ్యూనిటీలు అధికంగా ఉన్న ప్రాంతాలలో బాలికలకు ప్రాధమికోన్నత స్థాయిలో నాణ్యమైన విద్యను అందించడానికి రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయుట.

## జీవనోపాధులు

### రాష్ట్రప్రభుత్వ పథకాలు

1) చిరువ్యాపారులు, వీధి వ్యాపారులకు వడ్డీ లేని ఆర్థిక సహాయం రూ.10,000/-లు అందజేయడం జరుగుతుంది.

2) దుకాణం నిర్వహించే నాయి బ్రాహ్మణ, దర్జీ మరియు రజకులకు సంవత్సరమునకు రూ.12,500/-లు ఆర్థిక సహాయము

3) మత్స్యకార కుటుంబాలకు చేపల వేట నిషేధ సమయములో రూ.10,5000/-లు ఆర్థిక సహాయము

4) చేనేత కుటుంబాలకు సంవత్సరానికి రూ.24,000/-లు ఆర్థిక సహాయము

### కేంద్రప్రభుత్వ పథకాలు

1. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

గ్రామీణ కుటుంబాలలోని వయోజనులకు ప్రతీ ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పాటు నైపుణ్యం అవసరము లేని ఉపాధిని చట్టబద్ధమైన హామీగా అందచేయబడుతుంది. పని కోరిన 15 రోజుల లోపు పనిని కల్పించకపోతే నిరుద్యోగభృతి చెల్లించవలసివుంటుంది. ఈ పథకం క్రింద పని చేసే ప్రదేశములలో త్రాగునీరు, నీడ, పిల్లల సంరక్షణ మరియు ప్రాథమిక చికిత్స సౌకర్యాలను కల్పిస్తారు. వివిధ శాఖల కన్వర్జెన్స్‌తో ఈ పథకం క్రింద వ్యవసాయం, ఉద్యానవనం, సహజవనరుల సంరక్షణ, గృహనిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.

2. ప్రధానమంత్రి కౌసల్ వికాస్ యోజన (PMKSY)

ఈ పథకం ద్వారా దేశంలోని 35 ఏళ్ళ లోపు వయస్సున్న యువతను వివిధ రంగాలలో నిపుణులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ,వృత్తి విద్యలలో కూడా శిక్షణ కల్పిస్తారు. ఇందుకొరకు 1500 బహుళ నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

3. ప్రధానమంత్రి ముద్ర యోజన

ఈ పథకం ద్వారా సూక్ష్మ, చిన్న తరహా సంస్థలను అభివృద్ధి చేయుటకు, ఆయా ఫైనాన్సింగ్ సంస్థలకు రీఫైనాన్సింగ్ చేయుట జరుగుతుంది. ఈ పథకం క్రింద రూ.50,000/-ల నుండి రూ.10,00,000/-ల

Vyoma.Net

వరకు దిగువ తెలిపిన విధంగా శిశు, కిషోర్, తరుణ్ అనే 3 కాటగిరిలలో ఋణాన్ని అందిస్తారు.

మొదటి క్యాటగిరి: రూ.50,000/-ల వరకు గల ఋణాలు

రెండవ క్యాటగిరి : రూ.50,000/-లు దాటి రూ.5,00,000/-ల వరకు గల ఋణాలు

మూడవ క్యాటగిరి : రూ.5,00,000/-లు దాటి రూ.10,00,000/-ల వరకు గల ఋణాలు

**4. మహిళా కిసాన్ సశక్తికరన్ పరియోజన**

వివిధ పథకాలు మరియు సంస్థల వనరులను వినియోగించుకుంటూ వ్యవసాయంలో మహిళలు తమ సామర్థ్యాలను ఒక కన్వర్జెన్స్ ఫ్రేమ్ వర్కులో మెరుగుపరచుకోవడానికి ఈ పథకం ఉద్దేశించబడింది. సుస్థిర వ్యవసాయావరణ పద్ధతులను (CMSA, NPM, ZBNF) ఆచరించుట ద్వారా మహిళా రైతుల స్థితిగతులను అభివృద్ధి చేయుటకు ఉద్దేశించబడిన పథకం. జాతీయ గ్రామీణ జీవనోపాధుల పథకం (ఎన్.ఆర్.ఎల్.ఎమ్) క్రింద అమలు జరుగుతుంది.

**5. దీన్-దయాళ్-ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన**

ఈ పథకం క్రింద గ్రామీణ యువతకు, మహిళలకు వివిధ రంగాలలో నైపుణ్యాలను పెంపొందించుకొనుటకు అవసరమైన శిక్షణను 2 నుండి 6 నెలల పాటు ఆయా శిక్షణా కేంద్రాలలో శిక్షణనివ్వడం, శిక్షణ అనంతరం కనీసం నెలకు రూ.6,000/-లు జీతం లభించే విధంగా ఉపాధిని చూపించడం జరుగుతుంది.

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న సేవలు**

**1. మహిళా - ఇ హాత్**

ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు తాము రూపొందించిన, తయారుచేసిన వివిధ ఉత్పత్తులను సులువుగా క్రయవిక్రయాలు జరుపుటకు రూపొందించబడిన ఆన్‌లైన్ మార్కెటింగ్ వేదిక.

## మౌలిక వసతుల కల్పన

**రాష్ట్రప్రభుత్వ పథకాలు**

**1) వై.ఎస్.ఆర్. గృహనిర్మాణం**

రాష్ట్రంలో ఇళ్ళు లేని పేద ప్రజలకు ఇళ్ళు నిర్మించి ఇవ్వడం, ఇళ్ళ స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించడం, అవసరమైతే ఇంటి నిర్మాణానికి బ్యాంకుల సహకారంతో ఇంటి మీద పావలా వడ్డీకి ఋణం అందించడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం.

**2) సుజల స్రవంతి**

రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి రూ.2/-లకే 20 లీ॥ శుద్ధమైన మంచినీటిని అందించే లక్ష్యంతో ప్రారంభించారు.

**కేంద్రప్రభుత్వ పథకాలు**

**1. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన (గ్రామీణ)**

2022 నాటికి అందరికి గృహ వసతి కల్పించాలని ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ద్వారా మైదాన ప్రాంతాలలో రూ.1.2 లక్షలు, కొండ ప్రాంతాలలో రూ.1.3 లక్షలు చొప్పున బి.పి.ఎల్ కుటుంబాలకు అందిస్తారు.

Vyoma.Net

2. **జాతీయ గ్రామీణ త్రాగునీటి పథకం**

దేశంలో త్రాగునీటి సౌకర్యం లేని అన్ని గ్రామీణ ప్రాంతాలకు సురక్షితమైన, తగినంత త్రాగునీటిని అందించాలన్నది ఈ పథకం లక్ష్యం.

3. **స్వచ్ఛ భారత్ అభియాన్**

బహిరంగ మల విసర్జనను నిర్మూలించుటకు వీలుగా ప్రతి కుటుంబాన్ని మరుగుదొడ్డిని నిర్మించుకొని వాడే దిశగా ప్రోత్సహించడము. మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలము లేని వారికి ప్రజలే నిర్వహించుకొనే పద్ధతిలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణము చేయడం. అదేవిధంగా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను అభివృద్ధి చేయడం.

4. **దీన్-దయాళ్-ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన**

దేశంలో విద్యుత్ సౌకర్యం లేని అన్ని గ్రామాలకు నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించటం ద్వారా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయ వినియోగదారులకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేయడం ఈ పథకం లక్ష్యం.

5. **శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రుర్బన్ మిషన్ (NRuM)**

గ్రామీణ ప్రాంతాలను బలోపేతం చేయుటకు, పట్టణాలకు వలస భారాన్ని తగ్గించడానికి వీలుగా గ్రామీణ ప్రాంతాలలో పట్టణాలతో సమానంగా సామాజిక, ఆర్థిక మరియు మౌలిక వసతుల అభివృద్ధిని చేపట్టి 3 సంవత్సరాలలో 300 స్మార్ట్ విలేజ్ క్లస్టర్లను అభివృద్ధి చేయడం ఈ పథకం యొక్క లక్ష్యం.

6. **ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన**

దేశంలోని మారుమూల ప్రాంతాలు, గ్రామాలు మరియు జిల్లాలను కలుపుతూ అన్ని వాతావరణాలకు తగిన విధంగా ఆల్ వెదర్ రోడ్లను నిర్మించుటకు ఉద్దేశించబడిన పథకం.

7. **సౌభాగ్య (సహజ్ బిజిలి హర్‌ఘర్ యోజన) (రూరల్)**

దేశంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని విద్యుత్ కనెక్షన్ లేని పేదలందరికి ఉచితంగా విద్యుత్ కనెక్షన్‌ను అందించడం ఈ పథకం ఉద్దేశ్యం.

8. **ఉజాలా**

విద్యుత్‌ను ఆదా చేసేందుకు ఎల్.ఇ.డి బల్బుల వాడకాన్ని పెంచే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

9. **ప్రధానమంత్రి ఉజ్వల యోజన :**

పేదరిక రేఖకు దిగువనున్న కుటుంబాలలోని మహిళలకు ఈ పథకము క్రింద ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వబడతాయి.

Vyoma.Net